# జల్స సాలానా (వార్షిక బహిరంగ సభ) ఇంగ్లాండ్ సందర్భమున అహ్మదియ్యాహ్ జమాఅత్‌పై అవతరించిన అనుగ్రహముల ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.08.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. వార్షిక బహిరంగ సభ నిర్వహించుటకు అల్లాహ్ తఆలా మనకు అనుగ్రహము కల్పించెను. మూడు రోజులలో అల్లాహ్ తఆలా అనుగ్రహములను కురుస్తున్నట్లు మనము తిలకించినాము. జల్స (సభ) కొరకు సంవత్సరం పొడుగునా నిరీక్షించడం జరుగుతుంది. నిర్వహాకులు చాలా సన్నాహాలు చేయవలసి వుంటుంది. కాని సభ మొదలైన తర్వాత ఈ మూడు రోజులు రెప్ప పాటులో ఎలా గడిచిపోతాయో తెలియనే తెలియదు.

ఈ సంవత్సరం ప్రజలకే కాక నాకు కూడ కొన్ని భయాందోళనలు వుండెను. కొందరు వ్యాకులతను తెలుపుతు ఉత్తరములు వ్రాసిరి. ప్రజలతో పాటు నేను కూడ దుఆలు చేస్తుంటిని. ఏదిఏమైనప్పటికి అల్లాహ్ తఆలా అన్ని భయాందోళనలను, భయములను శాంతిలో మార్చెను. వ్యాపించి వున్న కోవిడ్ మహమ్మారి కూడ ఒక కారణమయ్యెను. పాల్గొన్నవారిలోని కొందరి పై దీని ప్రభావము పడివుండవచ్చును కాని చాలా వరకు అల్లాహ్ తఆలా కృప కలిగెను.

అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా సభలో సేవలందించిన సేవకులందరికి కృతజ్ఞతలు తెలిపిరి. పాల్గొన్న వారి అభిప్రాయములను, అల్లాహ్ తఆలా అనుగ్రహములను ప్రస్తావిస్తు ఇట్లనిరి. సభ సన్నాహాల నుండి వైండ్అప్ (సర్దుట) వరకు నిస్వార్థముగా సేవలందించిన సేవకులకు మొదట నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పటికి వారు వైండ్ అప్ పనులు చేస్తున్నారు. సభ జరుగుతున్నప్పుడు స్త్రీ, పురుషులైన సేవకులు తమ తమ ప్రతిభను బట్టి చాలా మంచి సేవలందించారు. ఇందుకు సభికులందరు కృతజ్ఞత తెలుపవలెను.

కొన్ని లోపములు, తప్పులు దృష్టికి వచ్చినాయి. వాటిని ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి. ఇంత పెద్ద ఏర్పాట్లలో కొన్ని లోపములు ఏర్పడుట సహజమే. ఆయా లోపములను నిర్వహకులు సరిదిద్దుకోవలెను. ఉదా॥ స్త్రీల (లజ్న)లో భోజన వసతి గురించి కొన్ని ఫిర్యాదులు అందినాయి, ఇంకా మరికొన్ని విషయములు తెలిసినవి. దీని గురించి ప్రజల నుండి వచ్చిన ఉత్తరములను నేను వెంట వెంటనే నిర్వహకులకు పంపుతున్నాను. వాటిని పరిశీలించి తమ ఎర్రటి పుస్తకములో ఆయా లోపాలను వ్రాసుకొని వచ్చే సంవత్సరం ప్రతి విభాగములో మెరుగైన ఏర్పాట్లకు ప్రయత్నించవలెను.

ఎమ్.టి.ఏ.కూడ చాలా మంచిగా కార్యక్రమాలను ప్రసారం చేసినది. ఈ సారి స్టూడియో మొత్తం వీరు స్వయంగా సిద్ధము చేశారు. తద్వారా కొన్ని వేల పౌండ్లు మిగిలినవి. ఈ సారి అనేక అభివృద్ధి చెందిన దేశములను, వెనుకబడిన దేశములను సభ కార్యక్రమాలలో భాగస్వాములుగా చేశారు. దీని వలన ఇక్కడ కూర్చున్న సభికులు ఇతర దేశములలో నివసిస్తున్న తమ సోదరులను చూస్తుండిరి. ఇలా ఏర్పడిన ఒక ఐక్యత దృశ్యమును మనము ఎమ్.టి.ఏ. కెమరా కన్ను ద్వారా తిలకించినాము. ఇది అల్లాహ్ తఆలా ప్రత్యేక కృప, అహ్మదియ్యహ్ జమాఅత్ ఐక్యతను మొత్తం ప్రపంచానికి చూపించి వారి నోరు మూయించినందుకు ఎమ్.టి.ఏ. సేవకులు కృతజ్ఞత పొందుటకు అర్హులైనారు.

అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా జమాఅత్‌లోని జమాఅతేతర, క్రొత్తగా బైఅత్ చేసిన, పాత్రికేయుల వివిధ అభిప్రాయముల ఆధారంగా అల్లాహ్ తఆలా శుభములను ప్రస్తావిస్తు ఇట్లనిరి. సభ ద్వారా అల్లాహ్ తఆలా ఎలా ఇస్లాం సందేశమును ప్రపంచములో వ్యాపింపజేసెను.

వర్తమాన ఖలీఫాతో ప్రజల అభిమానము, అనురాగ సంబంధమును తెలుపుతు ఇట్లనిరి. నైజెర్‌లోని ఒక అహ్మదియేతరులు విద్యావంతులు అబూబక్ర్ సీనీ గారు నియామే నగరములోని ఒక మస్జిద్‌నకు ఇమామ్‌గా వున్నారు. వారిట్లు తెలిపిరి. వర్తమాన ఖలీఫాతో ప్రజల అభిమానము, అనురాగ సంబంధము నన్ను అన్నిటికంటే ఎక్కువ ఆశ్చర్యపరచినది. ప్రజలు వర్తమాన ఖలీఫా ఒక్క సంజ్ఞతో ఎలా విధేయత ప్రదిర్శస్తున్నారు. ఉపన్యాసముల సమయములో మొత్తం మౌనము, నిశ్శబ్దం ఆవహించెను. ఇంకా ఇట్లనిరి. ఈ అభిమానమును, ప్రేమను స్వయంగా అల్లాహ్ తఆలా ప్రజల హృదయాలలో కల్పించినట్లు తెలుస్తుంది. ఎందుకనగా ఇందులో ఎలాంటి కల్పితము లేదు.

బుర్కినాఫాసులోని ఒక జమాఅతేతర మిత్రుడు ఇస్‌హాఖ్ గారిట్లు తెలిపిరి. మీ వార్షిక సభ చాలా అద్భుతంగా వుండెను. ఇది సాటిలేనిది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి రావడం, ఒక్క ఇమామ్‌ను అనుసరించుట ఒక మహిమ కంటే తక్కువ కాదు. ఈ సభ నిరుపమాణమైనది. ఎవరైనా నమ్మినా నమ్మకపోయినా నేడు నిజమైన ఇస్లాం అహ్మదియ్యత్ మాత్రమే. ఈ యదార్థమును గుర్తించి ప్రజలు ఇందులో ప్రవేశించే రోజులు దూరము లేవు.

ఇంకా ఫ్రెంచ్ గయానాలో ఒక సిరియన్ జమాఅతేతర సభ్యులు వున్నారు. వారు మొదటి సారి సభను దర్శించినారు. అరబి మాట్లాడేవారి కొరకు మస్జిద్‌లో ఎమ్.టి.ఏ. అల్ అరబియ్యహ్ ద్వారా సభ కార్యకలాపాలు చూడుటకు ఏర్పాట్లు చేయబడెను. వీరిట్లు తెలిపిరి. నేను మొదటిసారి జమాఅత్ సందేశమును వింటున్నాను. నేను మొదటి సారి మీ ఖలీఫా ప్రసంగమును విన్నాను. నిజమైన ఇస్లాం సందేశమును ప్రపంచములో అందిస్తున్న ఒక మంచి సంస్థ వున్నదని నేను చాలా ప్రభావితమైనాను. ఒక ఖలీఫా బైఅత్‌లో ప్రపంచం మొత్తం పని చేస్తున్నది. నేనిప్పుడు తప్పక మీ జమాఅత్ గురించి పఠించెదను. ఇంకా పరిశోధింతును.

లైబేరియాలోని ఒక ముస్లిమేతరులైన అతిథి ఇట్లనిరి. అహ్మదియ్యహ్ ఖలీఫా ప్రసంగమును విని నేను చాలా ప్రభావితమైనాను. అహ్మదియ్యహ్ జమాఅత్ చాలా క్రమశిక్షణ గల గట్టి జమాఅత్ అని నేను ఇంతకుముందే విని వున్నాను. అహ్మదియ్యహ్ జమాఅత్ ఒక నాయకుని చేతిలో ఐక్యతగా వుంటూ శాంతికి ప్రయత్నిస్తున్నట్లు నేడు నేను కండ్లారా చూశాను.

జింబాబ్వేలోని ఒక క్రైస్తవ పాద్రి గారు సభ చివరి రోజు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు ముగింపు ఉపన్యాసము విని చాలా ప్రభావితమైరి. అనంతరం తమ మనోభావాలను వెల్లడిస్తు ఇట్లనిరి.

మీ ఖలీఫా ప్రసంగము ఎంతో అద్భుతంగా వుండెను. ఇస్లాం మహిళల హక్కులను హరించినదని, ఎలాంటి స్వతంత్రత ఇవ్వలేదని నేను భావించేవాడిని. కాని ఈ ప్రసంగము విని నా అభిప్రాయము మారిపోయినది. మహిళకు ఇస్లాం ఇచ్చిన హక్కులు క్రైస్తవ మతము ఇవ్వలేదని తెలుపుటకు నేను ఏమాత్రం సంకోచించడం లేదు.

ప్రచారము పొందుతున్న ఆయూరికోస్ట్‌లోని ఒక మిత్రుడు ఇట్లు తెలిపిరి. నేను మొదటిసారి ఒక సభను టి.వి.ద్వారా ప్రత్యక్షంగా చూశాను. సభ ఏర్పాట్లను చూసి చాలా ప్రభావితమైనాను. ఇంత పెద్ద సంఖ్యలో క్రమశిక్షణతో గట్టి ఏర్పాట్లతో ఒక కార్యక్రమములో పాల్గొనడం ఖిలాఫత్ శిక్షణ ప్రభావము వారిపై చాలా గట్టిగా వున్నదని తెలుస్తుంది. హ॥జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపైన ప్రజలు ఏ విధంగా బైఅత్ చేసేవారో వారికి తెలియదు. కాని నేడు ఖలీఫా హస్తమున ప్రజలను బైఅత్ చేస్తూ చూసి మనసుపై చాలా ప్రభావము పడినది. ఆ పరిస్థితి వర్ణాతీతం.

సభలోని మూడు రోజులు మొత్తం కార్యక్రమాలను తిలకించిన కూమరూన్‌లోని ఒక స్థానిక మహిళ సభ ముగిసిన తర్వాత ప్రజలకు ఇట్లు ఉపదేశము చేసెను. మన వద్ద ఎమ్.టి.ఏ. వుండడం మన అదృష్టము. ఇదొక టి.వి.చానల్ కాదు వాస్తవానికి ఇది పాఠశాల, విశ్వవిద్యాలయం. ఇక్కడ ప్రజలు రోజు విద్యనభ్యసిస్తారు. మేము కూడ ఈ మూడు రోజులలో చాలా విద్యను పొందాము. ప్రతిఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవలెను. క్రమం తప్పకుండా ఇంట్లో దీనిని తిలకించవలెను. పిల్లలకు కూడ చూపించవలెను. తద్వారా అందరి ఇస్లాం విద్య పెరుగును. మన విశ్వాసము పెరుగుటకు వర్తామన ఖలీఫా జుమా ప్రసంగములు (ఖుత్బాలు) ఇతర ఉపన్యాసములను తప్పక వినవలెను.

కాంగోకంషాసా నుండి మరొకరి అభిప్రాయము గలదు. సభ ముగిసిన తర్వాత వారిట్లు తెలిపిరి. హ॥జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు అందించిన స్వచ్ఛమైన ఇస్లాం బోధనను మనకు నేడు అహ్మదియ్యాహ్ జమాఅత్ అందిస్తున్నది. నా దృష్టిలో ఇది అహ్మదియ్యాహ్ జమాఅత్‌కే సాధ్యమైనది. ఎలాగైనా జమాఅత్‌లో చేరాలని నేను కోరుతున్నాను. అల్లాహ్ తఆలా ఇందుకు నన్ను అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక!

సందేశము పొందుతున్న ఒక అల్బానియన్ ముస్లిం అమ్మాయి ఇట్లు అభిప్రాయపడెను. యు.కె. సభ చాలా అద్భుతంగా వుండెను. ఇందులో పాల్గొన్న వారి సంఖ్య అసాధారణంగా వుండెను. నేనింకా జమాఅత్‌లో చేరలేదు. కాని ఈ సభ వలన ఈ జమాఅత్ ప్రాముఖ్యత, దీని సత్యత గురించి గంభీరంగా ఆలోచించాలని నాకు శ్రద్ధ కలిగినది.

ఆస్ట్రేలియాలో క్రొత్తగా బైఅత్ చేసిన ఒకరు ఇట్లనిరి. ప్రపంచవ్యాప్త బైఅత్ నా కొరకు చాలా ఆశ్చర్యకరంగా వుండెను. ఇప్పుడు నేను ఎంతటి ఆధ్యాత్మిక అనుభూతిని పొందినానో ఇంతకుముందు నేనెన్నడు పొందలేదు. ఈ ఆధ్యాత్మిక అనుభూతి నాకు ఆత్మ శాంతి, సంతృప్తినికి కలిగించెను.

యెమెన్ నుండి ఒక మహిళ షీమా ఖాసిమ్ గారిట్లు తెలిపిరి. మేము సభ కార్యక్రమాలను చూశాము. మేము స్వర్గములో వున్నట్లు అనిపిస్తుండెను. ఇస్లాం సూర్యుడు మాపై మరల ఉదయించెను. మా హృదయములకు, ఆత్మకు తాజాదనం అందించెను. మాలో నిజమైన విశ్వాసము, ప్రేమ, ఐక్యత, సద్గుణముల స్ఫూర్తిని నింపెను. మేము మమ్ములను మరచిపోయి వుంటిమి. కాని మా హృదయములు మీతో వుండెను. మేము ఒకే ఇంట్లో వుంటిమి. ఒక అహ్మదీయుడు తప్ప దీనిని మరెవరు ఊహించలేరు. ఖిలాఫత్‌ను అల్లాహ్ తఆలా సదా కొనసాగించుగాక! ఇది లేనిదే మన ఉనికి లేదు, లక్ష్యము లేదు.

కబాబీర్‌లోని ఒక అరబ్ మహిళ ఇట్లనిరి. బైఅత్ సందర్భమున మేము వర్తమాన ఖలీఫాతో కలిసి వున్నామని మేము భావిస్తుంటిమి. మన మధ్య ఎలాంటి దేశము కాని సముద్రము కాని లేకుండెను. ఇంతటి ఆనందముతో నా గుండె పగిలిపోతుందని నేను భావిస్తుంటిని.

జర్నలిస్ట్ అయిన బి.బి.సి ప్రతినిధి ఎడ్వర్డ్ సాల్ట్ ఇట్లనిరి. నేను సభలో చాలా మంచి సమయము గడిపినాను. ఆతిథ్యము చాలా గొప్పగా వుండెను. వివిధ ఉపన్యాసములు విని నాకు చాలా సంతోషము కలిగినది. భవిష్యత్తులో కూడ నేను మీతో కలిసి పని చేయుదును.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహ్ ఖుత్బా చివరలో గౌ॥ నుస్రత్ ఖుద్రత్ సుల్తానా భర్త గౌ॥ ఖుద్రతుల్లాహ్ అద్‌నాన్ ఆఫ్ కెనడా, అర్ధ శతాబ్దము కంటే ఎక్కువ జమాఅత్ సేవలందించు అనుగ్రహము పొందిన జీవిత సమర్పితులు గౌ॥ చౌధ్రి లతీఫ్ అహ్మద్ ఝుమట్ గారు, గౌ॥ ముష్తాఖ్ అహ్మద్ ఆలమ్ గారు తండ్రి గౌ॥ ముహమ్మద్ ఆలమ్ గారు ఆఫ్ మీర్‌పూర్ కశ్మీర్ గారి సద్గుణములను ప్రస్తావించి జుమా నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |